# బంగారు గాజులు



కమలకి వేళ చాలా ఆనందంగా ఉంది.

తెల్లవారిన దగ్గర నుండి కాలొక చోట నిలవటం లేదు. ఎంత తొందరగా బడికి టైము అవుతుందా, ఎప్పుడు పుస్తకాలు పట్టుకొని బడికి పరుగెడదామా, ఎంత తొందరగా తన ఆనందాన్ని నలుగురికి పంచిపెడుతూ రాజేశ్వరిని, శారదను ఉడికిద్దామా అని ఉంది.

అవకాశం దొరకలేదు గాని విమలా వాళ్లింటి కెళ్లి బంగారు గాజులు చూపించి తెచ్చేది. కాని, అమ్మ అసలు ఇల్లు కదల నిస్తేనా? పోనీ, వీథిలో నిలబడి చూస్తే వాళ్ల ఇంటి అరుగు మీద కనిపిస్తే కేకవేసి పిలిచి చూపించుదా మనుకున్నా అమ్మ వీథి వైపు పోనిస్తేనా?

"అమ్మాయీ! కమలా! తమ్ముడు లేచిన ట్టున్నాడు. కొద్దిగా ఆడించమ్మా!"

"కమలా! మన పెరటిలో మందార పువ్వు లేమైనా ఉన్నాయేమో చూడే! ఉంటే నాలుగు కోసి దేవుడి మందిరం దగ్గర పెట్టు."

"పూజయ్యే కాసేపూ అల్లరి చేయకండ్రా! అమ్మలూ, చెల్లాయి ఏడుస్తోంది. అల్మారాలో స్టీలు గ్లాసుతో పాలున్నాయి, తాగించమ్మా!"

"అయ్యయ్యో! నీళ్ల పొయ్యిలో కర్రలు మండి నుసయిపోయాయి! కమలా! రెండు కర్రలు పొయ్యిలో పడేయ కూడదటే?"

"కమలా! నాన్నగారి స్నానానికి నీళ్ళు పెట్టావా?"

అలా ఏదో పని. ఎప్పటి కప్పుడు పిలుపులే. ఎప్పుడు పిలుస్తుందో, తాను లేకపోతే ఏం ముప్పో అని గడియారాన్ని పదే పదే చూస్తూ ఎక్కడికీ కదలలేక పోయింది కమల.

తా నీ ఉదయం ఎన్నో చేయాలను కుంది. ఎందరినో ఊరించాలనుకుంది. ఎందరికో తన బంగారు గాజులు చూపించి సంబరపడా లనుకుంది. అసలు ఆ ఆలోచనలతో రాత్రంతా నిద్ర పడితేనా? రాత్రి నాన్నగారు వస్తూనే గాజులు చూపించిన దగ్గరి నుండి రాత్రి ఎన్ని కలలు కంది! రాత్రి నిద్ర నిండా కలలే! ఆ కలలు నలా కంటూ ఉండాలని మన సులో ఉన్నా, ఈ నిద్రలో పడి ఉదయాన ఆలస్యంగా లేచి తాను చేయాలనుకున్న నాలుగు పనులు చేయలేదేమో అన్న భయం వెంటపెట్టగా రాత్రి ఎలా గైతేనేం గడిపింది.

తమ్ముడిని ఉయ్యాలలో వేసి, చెల్లాయి నెక్కడికీ పోనీయకుండా గదిలో కూర్చోపెట్టి, గదిలోకి పోయి చిన్న అద్దం లోకి చూసుకుంది — చేతి కున్న బంగారు వంకీగాజులు ఎలా కనిపి స్తున్నాయో అని. తెల్లగా, ముద్దుగా ఉన్న చేతులకు గాజులు చాలా అందంగా అమరినట్టు తోచింది కమలకు. కాని, అద్దం చిన్న దవడంవల్ల ముఖం కని పిస్తే చేతులు కనిపించటం లేదు. చేతులు కనిపిస్తే ముఖం కనిపించడం లేదు.

'శారద వాళ్లింటిలో లాగ పెద్ద నిలువుటద్దమైనా లేదు ఇంట్లో.' బాధపడింది కమల.

శారద వాళ్లింటికి పోయి అద్దంలో చూచుకుంటే బాగుండునేమో అని అనిపి స్తోంది గాని, ఆ పిల్ల కెంత గర్వమనీ! కోడంబాకం పరికిణీ కట్టుకొచ్చిన నాడు ఎంత గీరగా చూసింది తన వైపు!

"కమలా! ను వ్వెప్పుడూ ఈ పరికిణీలే కట్టుకుంటావేం? నీకు కోడంబాకం పరికి[illegible] తే మొన్న పుట్టిన రోజున కుట్టించుకున్నదానితో పదకొం డున్నాయి, తెలుసా? మా మామయ్య మద్రాసు నుండి వచ్చేటప్పుడు పట్టు పరికిణీ తెస్తాడు. మా కలకత్తా అన్నయ్య పెళ్లి కయితే ..."

తను వినలేకపోయింది. శారదకు మామయ్య లున్నారు; అన్నయ్యలు, అక్క య్యలు- అందరూ ఉన్నారు. మరి తనకో?

# గానలహరి



భారత స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా మద్రాసులోని 'కళావాహిని' సాంస్కృతిక సంస్థవారు మండపాక శారద, జి. ఆనంద్‌ల సంగీత కచేరీ స్టార్ టాకీస్‌లో ఏర్పాటు చేశారు.

నగరంలోని ప్రముఖులు అనేకమంది ఈ కార్యక్రమానికి హాజరైనారు.

ప్రథమంలో శ్రీ మోహనరావు స్వాగతం పలికారు.

సుమారు 16 ఏళ్ళు దాటని కుమారి శారద శాస్త్రీయ సంగీతాన్ని ఆలాపిస్తూంటే ఆ చిన్నారి పసిడి గొంతులో వేణువులు పలికినవి.

శారద మహాగణపతి, వాదలోలుడై, ఆడమోడిగలదా, దేవాదిదేవా వంటి దీక్షితర్, త్యాగరాజ, బాలమురళి సాహిత్యాలను పాడి సంగీత కళాప్రియుల అభినందనలను అందుకుంది.

మురళీగానలోల— ధీరసమీరే, స్థిరతా నహి నహి రే, క్షణమధునా, రాధను నను చూడుమా, గాండీవపుట్టిన దేశం, నీవేరా నా మదిలో, ఒక పిలుపులో పిలిచితే, రేపల్లె వీనెను, తొలిరేయి, అబ్బాయిలూ అమ్మాయిలూ, పాడెద నీ నామమే, ఈ వీణకు శ్రుతి లేదు, బోల్‌రే . . . మొదలయిన పాటలను లలితంగా పాడి ఆనంద పరిచింది. కంఠమాధుర్యానికి తోడు సాధన జత పడితే శారద గానశారద కాగలదనిపించింది.

మరొక వర్ధమాన గాయకుడు జి. ఆనంద్. ఇతడు చిన్నతనం నుంచీ సంగీతం మీద శ్రద్ధ మరల్చుకొన్న యువకుడు. తండ్రి వద్ద కాస్త సంగీత పాఠాలు నేర్చుకోవడం, 1966 నుంచీ సుకుమార్ ఆర్కెస్ట్రాలో పాడుతూండడంతో మంచి అనుభవాన్ని, అందుకు తగిన సరదా సంపాదించుకొన్నాడు.

ఇతని గొంతు కమ్మగా ఉంటుంది. ఆ గొంతులోని లాలిత్యాన్ని తెలుగు సినీ రంగం గుర్తించింది.

సుమారు 26 ఏళ్ళు నిండని ఈ తెలుగు గాయకునిలో ఉత్సాహానికి తగిన శ్రద్ధ మరింతగా సంగీత విద్యాభ్యాసం మీద ఉంటే మంచి భవిష్యత్తు ఉంది.

'కళావాహిని' అధ్యక్షులు శ్రీ బి. కృష్ణమూర్తిగారు శారదను, ఆనంద్‌ని ఆశీర్వదించి 'కళావాహిని' కృషికి అన్ని రంగాల ప్రజలు సహాయ సహకారాలను అందించాలని కోరారు.

—ఎల్లోరా

---

ఒక్క అన్నయ్య కూడా లేదు. అయితే నేం? తనేం ఉడుక్కుందా?

"మా కలకత్తా అన్నయ్య పెళ్ళికి ను వ్వింకా పరికిణీలే కడతావా, శారదా? అప్పటికి పెద్దదానివై పోతావు. అప్పుడు నీకు పట్టు చీరే వస్తుంది. ఈ పెద్ద వాళ్ళు మనల్ని పరికిణీ, ఓణీలతోనే గడిపేయమంటారు. కాని, ఇంట్లో పరికిణీ, ఓణీ వేసుకున్నా, వీధిలోకి వెళితే చీర కట్టుకోవాలమ్మా! నాకు చీరయితేనే బాగుంటుంది. చూడూ! మన శకుంతల వాళ్ల అక్కయ్య చీర కట్టుకుంటే ఎంత అందంగా ఉంటుందో!" అంది.

అప్పుడు శారద ముఖం చూడాలట, మాడిపోయిందా, మరేమన్నానా? పొట్టిగా, కాస్త లావుగా ఉన్న ఆ పిల్ల చీర కడితే చూడాలట. నవ్వు రాదూ? మరి చక్కగా తనలాగ పొడవుగా, నాజూకుగా ఉంటుందనా? తనలాగ పొడవైన జడ ఉందనా? లేక మరి దేనికోసమటమ్మా విరగబాటు? తను ఎలాంటి బట్టలు కట్టుకున్నా అందంగా ఉంటుందట— అమ్మ అంది. కానీ, తా నీ మాటల నెప్పుడో మాటవరసకి అంటే శకుంతల ఏమంది?

"అవునులేవే, కమలా! అందని పళ్లు పుల్లనట. అందుకని అందినవే తీయగా ఉంటాయని నీలాంటివా ళ్లనుకుంటారు" అంది. నైన్త్ క్లాసు చదువుతున్న శకుంతల మాటలు తన కర్థం కాలేదు. మరి తను చదివేది సెవెన్త్ క్లాసేగా? తన కెలా తెలుస్తుంది? అమ్మ నడిగితే అమ్మే అంది!

"నిజమే కమలా! అందని పళ్లు ఎలా ఉంటాయో ఎవరికి తెలుసు? అందిన వాటిలోనే తీయని పండ్లను ఎంచుకోవాలి, కమలా, మనలాటి వాళ్ళు." అమ్మ మాటలు తనకు నచ్చాయి.

క్లాసులో అందరికీ బంగారు గాజులున్నాయి. తనకు మాత్రం చెవులకు దుద్దులు తప్ప మరి ఒంటిమీద బంగారమే లేదు. మరి తనకు బాధవేయదూ? తనకు నగలు లేవని క్లాసమ్మాయి లందరూ హేళన చేస్తూంటే ఇంకా ఎలా ఉంటుంది? అమ్మతో బంగారు గాజులు చేయించమని చెబితే వినిపించుకుందా? "పోనీ, నాన్నగారికి చెప్పమ్మా!" అంటే 'అలాగే లేవే' అంటుంది. కాని, అడగదు.

అందుకని తనే నాన్నగారిని అడిగేసింది: "నాన్నగారండీ! ... మరే! ... మరే! ... నాకు బంగారు గాజులు చేయించరండీ! ... మరి ... మరి మా క్లాసులో వాళ్ళ శారదకి, డాక్టరుగా రమ్మాయికి, లక్ష్మికి, మళ్ళా వాళ్ళ హేమలతకి అందరికీ ఉన్నాయండి. మరి నాకే లేవండి. బంగారు గాజులు చేయించరా?"

నాన్నగారేం అమ్మలా వినుక్కోలేదు.

"గాజులు కావాలా, పాపా! ఓసీ! ఇంతేనా? మరింకేమిటో అనుకున్నాను. అలాగేలే, అమ్మా! చేయిద్దాం!" అన్నారు.

వంటింటిలోంచి తన మాటలు వింటున్న అమ్మ వైపు గర్వంగా చూచి, "మరండీ, నాన్న గారూ! వాళ్ల శమంత చేయించుకోలేదే? అలాంటి వంకీ గాజులే చేయించాలండి మరి" అంది.

"వంకీ గాజులే కదమ్మా? అలాగే! జీతాలు రానీ!" అన్నారు.

ఆవేళ సాయంత్రం వాళ్ల శమంతను బ్రతిమిలాడి జాగ్రత్తగా తెచ్చి ఇస్తానని ఆ పిల్లకు మాట ఇచ్చి కాగితంలో జాగ్రత్తగా పొట్లం కట్టి తెచ్చి నాన్నగారు ఆఫీసు నుండి రాగానే చూపించింది.

"ఏమిటమ్మా ఇవి? ఎహో! గాజులా! బాగున్నాయి" అన్నారు నాన్నగారు. చూస్తే ఎంత కోసం వచ్చిందనీ! అప్పుడే మతిమరుపా?

"వంకీగాజులండీ! నా కిలాటివే చేయించాలి మరి" అంది.

"అలాగేనమ్మా! చేయిస్తాను కదూ?" అన్నారు సన్నగా నవ్వుతూ.

జీతాలు అందాయని తెలిసి తల్చుకు గుర్తు చేసింది తను.

"రెండు నెలల వరకూ నాన్నగారినేం అడగకమ్మా! అయ నేదో ఆఫీసు గొడవల్లో ఉన్నారు. సమయం చూసి నే చెపుతాలే!" అంది అమ్మ.

కథ మళ్లా మొదటికి వచ్చిందేమో అని భయం వేసింది. నాన్నగారిని అడుగుదామని వెళ్లింది. కాని, అడగటానికి భయం వేసింది. నాన్నగారు ఎప్పుడూ ఎవరినీ కొట్టరు. తిట్టరు. కాని, ఆయనంటే భయం. అమ్మ కొడుతుంది. తిడుతుంది. కాని, అమ్మ అంటే భయం లేదు.

ఆ రోజంతా గాజుల గురించి నాన్నగారు మరిచిపోయారేమో అనే భయం వేసింది తనకి.

ఆ రోజు నిర్మల కూడా గాజులు చేయించుకుని వేసుకుని వచ్చింది క్లాసుకి. తన కెందుకో గొప్ప అసూయ కలిగింది. తను తప్ప అందరూ నిర్మల పక్కను ముందు బెంచీ మీద కూర్చుని మాట్లాడుకుంటూ, మాటిమాటికి తన వైపు చూస్తూంటే ఎంత ఏడుపొచ్చిందనీ!

"వాళ్ల నాన్నకి నూట ఏభై రూపాయలే జీతమట! మా అమ్మ చెప్పింది. మరి వాళ్ల నాన్న తన కెలా చేయిస్తాడే? గొప్పకోసం మా నాన్న చేయిస్తాడని చెబుతోంది గాని" అని అంటూంది రాజేశ్వరి.

"ఒక్క కోడంబాకం పరికిణీ కుట్టించుకోమందూ! గాజులు చేయించుకున్నంత" అంది శారద. ఆ పిల్లకి ఆ మాట తప్ప ఇంకోటి రాదు.

"వాళ్ల నాన్న పెద్ద బజారు కోమటి కొట్లలో పద్దులు రాస్తాడట రాత్రుళ్ళు. మరి ఊరకనే పనిచేస్తే నేమిటి?" చెబుతూంది శమంత.

తమ గురించి తనకు తెలియని విషయాలు వాళ్లెన్నో చెప్పుకుంటూంటే ఆశ్చర్యంతో విన్నది.

ఆ రోజు క్లాసులో పాఠం విన బుద్ధి కాలేదు.

ఆ రోజు రాత్రి భోజనం మానేసింది. ముందు అమ్మ బ్రతిమాలింది. తను విన లేదు. ఇంకా బ్రతిమిలాడించుకోవాలని

---

**'ఊర్వశి'**

ఉండగా అమ్మ కోపం ఆపుకోలేక కొట్టింది. మరి ఇక వచ్చినా అమ్మ మాట వినకూడ దనిపించింది. తను పంతం వదలలేదు.

నాన్నగారు వచ్చిన తరవాత అమ్మ అంతా చెప్పింది.

నాన్నగారు బుజ్జగిస్తూ వారం రోజుల్లోగా గాజులు చేయిస్తానని మాట ఇస్తే గాని తను పంతం వదలలేదు.

గాజులు వచ్చేంతవరకూ ఎవరికీ ఏమీ చెప్పదలుచుకోలేదు. గాజులు చూస్తే వాళ్ళ ముఖాలు ఎలా ఉంటాయో చూడా లనుకుంది కమల.

అద్దం ముందున్న కమల ఆలోచనలు పూర్తి కాక ముందే తల్లి దగ్గరి నుండి పిలుపు వచ్చింది.

"కమలా, చెల్లాయి నీళ్లలో ఆడుతోంది. చూడవే కాస్త."

పెరటిలో నీటి గంగాళం దగ్గరకు పరుగెడుతూంటే గడియారం తొమ్మిది కొట్టింది.

'అమ్మ బాబోయ్!' ఉలుక్కి పడింది కమల.

తా నీ వేళ ఎంతో వేగంగా పోదా మనుకుంది స్కూలుకి. కాని, ఆలస్యం అయ్యేటట్టు కనిపించింది. చెల్లెల్ని గదిలో వదిలి వంటింటి గుమ్మం దగ్గర నిలుచుంది కమల. మధ్యాహ్నం బడి నుండి వచ్చిన తరవాత భోజనం చేస్తానని చెప్పేలోగా తల్లి అంది:

"అలా నిల్చోకపోతే నాన్న గారికి పీట వేసి, మంచినీళ్లు పెట్టి, కంచం వెయ్య కూడదటే, కమలా? నీకూ బడికి టైము కావటం లేదూ? రా భోజనానికి. చెల్లాయి అలా ఆడుకుంటూంటుందిలే."

భోజనం దగ్గర కూడా మనసంతా బడిలోనే ఉంటే ఏదోలా భోజనం అయిందనిపించింది కమల.

జడను తీరుగా అల్లుకుని, కనకాంబరం పూదండ తలలో తురుముకొని, దోస గింజంత ఎర్రటి బొట్టు పెట్టుకుని, పువ్వుల పరికిణీ, తెల్ల జాకెట్టు కట్టుకుని, ఎర్రని మట్టి గాజుల మధ్య బంగారు గాజులు వేసుకుని, వాటిని చూచి మురిసిపోతూ బయలుదేరింది కమల, స్కూలుకి.

ఎక్కడి నుండి చూశారో నిర్మల, శమంత—క్లాసు రూమ్‌లోకి పరుగెత్తుకుంటూ వచ్చారు.

"శారదా! సీతా! రాజేశ్వరీ! లక్ష్మీ! రండర్రా! మన కమల గాజులు చేయించుకుంది. రండి, రండి" అంటూ కేక లేస్తూ పరుగెత్తు కొచ్చింది విమల.

అందరూ కమల చుట్టూ చేరారు.





"బరకగా ఉండే పాత కాలపు పళ్ల పొడులు మీ చిగుళ్లకు పళ్లకు చెరుపు చేస్తాయి...!"

కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడు కోండి. చెడు శ్వాసను అరికట్టండి!

పాతకాలపు బరకగా ఉండే పళ్ల పొడులు మీ చిగుళ్లకు, దంతాలకు చెరుపు చేస్తాయి, పళ్లపై నుండే ఎనామెలును అరగదీస్తాయి. కాల్గేట్ టూత్ పౌడరు అతి మెత్తగా ఉంటుంది. దాని లోని నురుగు నిచ్చు పదార్థం మీ పళ్ల మీది పాచి పొరలను తొలగిస్తుంది. వాటిని తెల్లగా శుభ్రంగా చేస్తుంది. అది మీ చిగుళ్లను మృదువుగా తోముతుంది. కాల్గేట్ లోని పుష్కలమైన నురుగు నిచ్చే చర్య పళ్ల సందుల లోనికి చొచ్చుకొనిపోయి చెడు వాసనను, దంతక్షయ కారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది. అందువల్లనే, కాల్గేట్ టూత్ పౌడరు చెడు శ్వాసను తక్షణమే అరికట్టి, దంతక్షయమును నివారిస్తుంది. దాని చల్లని, ఉల్లాసకరమైన రుచిని మీరెంతో మెచ్చుకుంటారు కూడా!

...పొదుపైన అధునాతన దంత సంరక్షణ ఉండగా, పాత కాలపు పళ్ల పొడి వాడటం దేనికి!




మీ కుటుంబం కోసం, ఎకానమీ సైజు కాల్గేట్ టూత్ పౌడరు కొనండి ఈ నాడే! నెలల తరబడి వస్తుం దొక డబ్బా!



...పరిపూర్ణ దంత సంరక్షణ కోసం వాడండి, శాస్త్రోక్తముగా రూపొందింప బడిన కాల్గేట్ టూత్ బ్రష్

TP G. 19 TL

"ఏవేవే, కమలా, ఈ గాజులూ?!"

"ఎక్కడ చేయించారే?"

"ఎన్ని తులాలే?"

"ఎంతయిందట అంతా కలిపి?"

ప్రశ్నల వర్షం కురిపించారు. వాళ్లీ ప్రశ్నలు అడుగుతారని తనకు తెలుసు. అందుకనే క్రితం రాత్రే తల్లి నుండి సమాధానాలు తెలుసుకుంది.

వాళ్ల ప్రశ్న లన్నింటికి చక్కగా, ఓపికగా సమాధానాలు ఇచ్చింది.

మనసు ఆనందంగా ఉండటం చేత క్లాసులో పాఠాలు జరుగుతున్నా ఏవో లోకాల తిరిగింది కమల.

సాయంత్రం బడి నుండి వస్తూంటే జానకి వెనక నుండి పిలిచి వచ్చి కలిసింది. జానకి ఆ బడిలో టెన్తు క్లాసు చదువుతూంది. కమలకన్నా నాలుగైదేళ్లు పెద్దది. జానకి తండ్రి కూడా కమల తండ్రి లాంటి చిన్న ఉద్యోగస్థుడే!

కమల భుజం మీద చెయ్యి వేసి అడిగింది జానకి గాజులు చూచి: "కమలా! ఆ గాజులు ఎక్కడ కొన్నారే?"

"కొనలేదమ్మా! పానుగంటి వారి షాపులో నాన్నగారు చేయించారు" అంది కమల.

"నాతో కూడా అందరికీ చెప్పినట్టే చెపుతావా, కమలా! నే నెవరితోనైనా చెపుతానని నీ భయమా? నలుగురికి చెప్పాలని కాదు నే నడిగింది. నాకూ అలాంటివి కొనుక్కోవాలని ఉంది. ఇందరి మధ్య మట్టి గాజులతో తిరగడమంటే బాధగా ఉంది. కనీసం బంగారులా కనిపించే ఈ గాజుల నైనా వేసుకోవాలని నా ఆశ. నాకు చెప్పవా?"

కమలకు ముచ్చెమటలు పోశాయి.

గొంతులో తడి ఆరిపోయింది. గొంతు పెగల్చుకుంది.

"జానకీ! మా నాన్నగారు నాతో అబద్ధం చెప్పరు. ఇవి మాత్రం బంగారు గాజులే."

జానకి కమలను చూసి జాలిగా నవ్వింది.

"కమలా! నువ్వూ నేనూ—మనిద్దరం ఒకటే. మీ నాన్న, మా నాన్న ఒకలాంటి జీతగాళ్లే. సంపాదన కూడా అంతే. మాకులాగే మీకూ ఆస్తిపాస్తులు లేవు. మీకన్నా మా దింకా పెద్ద కుటుంబం. నాకన్నా పెద్దన్న చదువుకుంటున్నాడు. ఇంకా ఇద్దరు చెల్లెళ్లు. నాయనమ్మ, అమ్మ, నాన్నా, మరి మేమూ—మాకు వచ్చేది నూట ఏభై రూపాయలు. ఆఫీసుకు మీ నాన్న లాగే నడిచి వెళతారు. నడిచి వస్తారు. ఇంతకాలమై ఉద్యోగం చేస్తున్నా, ఒక సైకిలు కూడా లేదు నాన్నకి. మా అమ్మ మెడలో పసుపుతాడు, నల్లపూసలు తప్ప మరేం లేవు. ఖర్మ కాలి నను పెద్దదాన్నైపోయాను. నాకు ఓణీలు, పరికిణీలు — ఎక్కడి నుండి వస్తుంది డబ్బు? నాకు బడి మానేయాలని ఉంటుంది! కాని, బడి మానేస్తే చదువెలా వస్తుంది? నాకు బాగా చదువుకొని ఉద్యోగం చెయ్యాలని ఉంది. అప్పుడు నేనే మా అమ్మకి, చెల్లెళ్లకి బంగారు గాజులు చేయిస్తాను. నాన్న గారికి సైకిలు కొనిపెడతాను. నాకుమాత్రం బంగారు గాజులు అక్కర లేదు. ఏ కున్న లాటివి నాకు చాలు. జాగ్రత్తగా వాడుకుంటే సంవత్సరమో, రెండు సంవత్సరాలో వస్తాయి. విన్ను మోసం చేయాలని కాదు. నే నప్పుడప్పుడు దాచుకున్న డబ్బు మూడు, నాలుగు రూపాయలు ఉంటుంది. సరిపోక పోతే మా అమ్మే ఇస్తుంది. అందుకనే అడిగాను. నాకు చెప్పవూ? ఎంతయింది? ఇంతకూ ఎక్కడ కొన్నారు?" అడిగింది జానకి, కమల భుజం నెమ్మదిగా రాస్తూ.

కమల కళ్లలో నీళ్లు నిలిచాయి.

"జానకీ! ... అయితే! ... అయితే!... ఇవి... నిజంగా బంగారు గాజులు కావా?" రోడ్డు మీద ఏడిచేంత పని చేసింది కమల.

జానకి కమల కళ్ల నీళ్లు తుడిచింది.

"కమలా! అబద్ధం చెప్పే అవసరం నాకు లేదు. నీకు నిజం తెలుసేమో అనే ఇంతసేపూ మాట్లాడాను. నీకు నిజం తెలియదని తెలిసి ఉంటే నిజాన్ని చెప్పే దాన్ని కాదు. కాని, నిజం తెలుసుకోవటం వల్ల ప్రమాదం లేదు. నష్టం అంతకన్నా లేదు. మన లాంటి వాళ్లు ఎంతో మంది నిజాలు తెలుసుకోలేక గిల్టును చూచి మోసపోయి ఏమీ చేయలేక ఏడుస్తున్నారు. నా ఈ మాటలు నీకు అర్థం కావు. కమలా! నేను బంగారం వస్తువులు పెట్టుకోకపోవచ్చు. కాని, బంగారాన్ని పోల్చగలను. ఉదయం గాజుల బరువు చూచినప్పుడే నాకు తెలిసిపోయింది. కాని, అందరి ముందు చెప్పే పని నాకేముంది? అందుకే ఒంటరిగా నిన్ను అడుగుతున్నాను. ఈ నగ పెట్టుకున్నందువల్ల వచ్చిన నష్టమేమీ లేదు, కమలా! ఇది బంగారం కాదని తెలుసు కాబట్టి దీని కివ్వవలసిన విలువ మన మిస్తాము. కమలా, మనం నిజమైన బంగారు గాజులు చేయించుకోవాలంటే మన కుటుంబాలు రెండేసి వెలలు వస్తూలుండాలి. మా నాన్నలాగే మీ నాన్న కష్టపడి సంపాదిస్తా నంటారే గాని లంచం పుచ్చుకోరు. మనకు ఆస్తులూ లేవు. మనకు మరి బంగారు గాజులు ఎలా వస్తాయి? డాక్టరుగా రమ్మాయి, ప్లీడరుగా రమ్మాయి, శారద, శమంత, వాళ్ల నిర్మల, మరి శకుంతల, రాజేశ్వరి లాగ మరి మనకు బట్టలూ రావు, నగలూ రావు. కొన్ని పరిస్థితులలో మనం నకిలీ నగలతోనే సరిపెట్టుకోక తప్పదు. మనం కోరుకున్న దేదీ మనకు దొరకదు. అమ్మ, నాన్నలకోసం మనం రెండో పెళ్లి వానికైనా సిద్ధపడాలి. నీకు తెలియదా— సుశీల వాళ్ల అక్కయ్య ఎవరిని పెళ్లి చేసుకోవలసి వచ్చిందో? మన గురించి మనకు తెలిస్తే ఆశాభంగమే లేదు. బాధకు అలవాటుపడితే బాధ అంతగా బాధించదు. కాని, మనకు ఎన్ని బాధలున్నా సరే, చదువు మానకూడదు. బాగా చదువుకోవాలి. కష్టపడి చదువుకోవాలి. బాగా చదువుకుంటే ఉద్యోగం దొరక్కపోదు. అప్పుడు మన చెల్లెళ్ళు మనలాగా కాక నిజంగా బంగారు గాజులే పెట్టుకోవచ్చు. ఆ గాజుల నెక్కడ కొన్నారో చెప్పవా? వాటిని చూచుకుంటే నాకు గాజులున్నాయి కదా అని తృప్తి. అంతే! చెప్పవూ?"

కమల కళ్ళు నీటితో నిండిపోయాయి.

"చెప్పవా, కమలా?"

"నాకు తెలియదు, జానకీ! ... నాకు తెలియదు ... ఇవి బంగారంవి కావనీ తెలియదు... నాకు ... నా కసలు ... ఇవి బంగారంవి కావని ఎందుకు చెప్పావు? నాకు ... నాకు ... ఇప్పుడు ... ఇప్పుడు... ఇవి వద్దే వద్దు ... ఉంటే బంగారంవి వేసుకుంటా ... లేకపోతే ... లే ... లేదు" అంది కమల ఏడుస్తూ.

"తప్పు, కమలా, అలా అనకూడదు. సిల్కు పరికిణీలు లేవని బట్టలు వేసుకోవటం మానేయం కదా? వెండి కంచాలు లేవని భోజనం చేయటమే మానేస్తున్నామా? బంగారం గాజులు లేనప్పుడు మట్టి గాజులు వేసుకోవటం లేదూ? మరి ఇవి బంగారం లాంటి గాజులే కదా? బాధ ఎందుకు? బాధపడకు! ఈ గాజుల కోసం ఇంట్లో తగువు పడకు. వీటిని ఎక్కడ కొన్నారో, ఎంతకు కొన్నారో అనే విషయాలు కూడా నువ్వు తెలుసుకో నవసరం లేదు. ఇవి మన ఊరిలాంటి చోట దొరకవు. పెద్ద పట్నాల్లో దొరుకుతాయి. అంతగా అయితే ఎవరిచేత నైనా తెప్పించుకోవచ్చు. నా గురించి బాధపడకు. నే నెలాగో కొనుక్కుంటాను. గాజులుమాత్రం తీసివేయకు. ఈ గాజులే మన కుటుంబాలను మనకు గుర్తుకు తెస్తాయి. ఈ గాజులే మనకు దీక్షా కంకణాలు. ఈ గాజులే మనం కష్టపడి చదువుకోవాలని, మంచి ఉద్యోగాన్ని సంపాదించుకోవాలని, తమ్ముళ్లను, చెల్లెళ్లను సుఖపెట్టాలని గుర్తుకు తెస్తాయి. వీటిని చూచుకుని మన బాధ్యతలు గుర్తుకు తెచ్చుకుని మసలాలి. నువ్వుమాత్రం వీటిని తీసివేయకు." కమల కంటి నీరు తుడుస్తూ అంది జానకి.

తనకన్నా పెద్దదైన జానకిని, ఆమె కన్నా ఉన్నతమైన భావాలను అందుకొని జీర్ణించుకోవాలన్న తలపుతో తనలాంటి జానకిని చూస్తూ ఉండిపోయింది కమల. ★



ఆక్కరంత్రి చీకటం

ఫోటో— కె. అప్పారావు (గ్రూపు - 24)